క్లుప్తంగా

ఓటరు నమోదుపై అవగాహన


ప్రతిజ్ఞ చేస్తున్న కళాబృందం

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని నందిగామ గ్రామంలో మంగళవారం తహసీల్దార్ సురేశ్‌కుమార్ ఆధ్వర్యంలో ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నందిగామ గ్రామంలో కళాబృందం ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రమేశ్, సిద్దులు, ఎల్లయ్య, కృష్ణ, విజయలక్ష్మి, దేవదాస్, మాదవి, శేఖర్, ఎల్లం, కార్యాలయ సబ్ ఆర్డీనేట్ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఇంటికి.. విద్యార్థులు


ఇళ్లకు వెళ్తున్న నర్సాపూర్ మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు

నర్సాపూర్: పాఠశాలలకు వేసవి సెలవులు రావడంతో విద్యార్థులు మంగళవారం ఇంటి ముఖం పట్టారు. ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో ఉంటూ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు సెలవులు రావడంతో తమ పెట్టె, సామన్లు సర్దుకుని సంతోషంగా తమ తల్లిదండ్రులతో కలిసి ఇంటికి వెళ్లారు.

చెట్టుకొమ్మతో ప్రమాదాలు


రోడ్డుపై ప్రమాదభరితంగా చెట్టు కొమ్మలు

శివ్వంపేట(నర్సాపూర్): రోడ్డును కమ్మేసిన చెట్టుకొమ్మతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. తూప్రాన్ – నర్సాపూర్ హైవే చండీ గ్రామ శివారు వద్ద సోమవారం రాత్రి ఈదురు గాలులతో రోడ్డు పక్కన ఉన్న ఎండిపోయిన చెట్టు కూలిపోయింది. దీంతో మంగళవారం తూప్రాన్ వైపు వెళ్తున్న పలువురు ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కిందపడి గాయపడ్డారు. సంబంధిత అధికారులు స్పందించి.. రోడ్డుపై అడ్డంగా ఉన్న కొమ్మలు తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

పెద్దశంకరంపేట(మెదక్): ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు అమ్మ ఆదర్శ కమిటీలు, హెచ్ఎం సహకరించాలని పీఆర్ ఏఈ విజయ్‌కుమార్, ఎంపీడీఓ రఫీఖ్ ఉన్నీసా అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో అమ్మ ఆదర్శ కమిటీలు, మహిళా సమాఖ్య సభ్యులు, ఐకేపీ సిబ్బంది, హెచ్ఎంలతో సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఐఎస్ కో ఆర్డినేటర్ సంపత్ రెడ్డి, ఐకేపీ ఏపీఎం గోపాల్ తదితరులున్నారు.

ఎల్లమ్మ ఆలయంలో కలశపూజ


ఆలయంలో కలశాలతో భక్తులు

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రంలోని ఎల్ల మ్మ తృతీయ వార్షికోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆలయంలో 108 కలశాలతో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు అమ్మవారికి అభిషేకం, అలంకరణ, అర్చన నిర్వహించారు. కార్యక్రమంలో విజ య వెంకట్ గౌడ్ దంపతులు, మండల గౌడ సంఘం సభ్యులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయాలి

హవేళిఘణాపూర్(మెదక్): గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలనలో సమన్వయంతో పని చేయాలని హవేళిఘణాపూర్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి అన్నారు. పెండింగ్ పనులు పూర్తి చేసేలా చూడాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాధాకిషన్‌యాదవ్, మండల కోఆప్షన్ సభ్యులు ఖాలేద్, ఎంపీడీఓ శ్రీరామ్, ఏఓ నాగమాధురి, వెటర్నరీ అధికారి లక్ష్మణ్, సుధాకర్, ఫారెస్ట్ అధికారి శ్రవణ్ పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

మెదక్ మున్సిపాలిటీ: కరాటేతో ఆత్మస్థైర్యం, శారీర ధారుఢ్యం పెరుగుతుందని రెంజుకి షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే ఆఫ్ ఇండియా సీనియర్ కరాటే మాస్టర్ నగేష్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని గుల్షన్ క్లబ్‌లో రెంజుకి షాటోకన్ స్పోర్ట్స్ కరాటే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కరాటే బెల్ట్ ఎగ్జామ్‌ను నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి సుమారు 50 మంది విద్యార్థులు పాల్గొనగా, ఈ బెల్ట్ ఎగ్జామ్ అబ్జర్వర్స్‌గా రియాజ్ వ్యవహరించారు. ఈ ఎగ్జామ్‌లో ఉత్తీర్ణ సాధించిన విద్యార్థులకు కరాటే మాస్టర్ నగేష్ మాస్టర్ బెల్టులు అందజేశారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ దినకర్ పాల్గొన్నారు.

శ్రీ ఆంజనేయ నమోస్తుతే..

జిల్లా వ్యాప్తంగా మంగళవారం జన్మోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో హనుమాన్‌కు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం యువకులు శోభాయాత్ర నిర్వహించారు.


కొడిపల్లి హనుమాన్ ఆలయంలో భక్తులు


నర్సాపూర్ రూరల్: పెద్దచింతకుంటలో...


శివ్వంపేట(నర్సాపూర్): చాకరిమెట్లలో..


నిజాంపేట హనుమాన్ ఆలయంలో ..


టేక్మాల్(మెదక్): కుసంగి ఆలయంలో..


మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలో..


తూప్రాన్‌లో..


మనోహరాబాద్(తూప్రాన్): కూచారంలో..

భూకబ్జాదారులను వదిలిపెట్టబోం

- ఎంపీ అభ్యర్థి నీలం మధు


పూజలు చేస్తున్న నీలం మధు తదితరులు

శివ్వంపేట(నర్సాపూర్): కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఉమ్మడి జిల్లా అభివృద్ధి కోసం పరిశ్రమలు నెలకొల్పారని ఎంపీ అభ్యర్థి నీలం మధు అన్నారు. మంగళవారం చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి, శివ్వంపేటలోని బగలాముఖీ శక్తిపీఠాన్ని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ధరణి పేరుతో భూకబ్జాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుని అసలైన రైతులకు న్యాయం చేస్తామన్నారు. మెదక్ ఇందిరమ్మ అడ్డా అని తప్పకుండా ఈసారి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని చెప్పారు. ఆయన వెంట కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి, సుదర్శన్‌గౌడ్, సుహాసినీరెడ్డి, రవీందర్‌గౌడ్, నవీన్‌గుప్తా, లక్ష్మీకాంతారావు, శ్రీనివాస్‌గౌడ్, వెంకట్‌రామిరెడ్డి తదితరులు ఉన్నారు.

జహీరాబాద్‌పై జెండా ఎగరేస్తాం


కాంగ్రెస్‌లో చేరిన వారితో మంత్రి దామోదర

రేగోడ్(మెదక్): జహీరాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని పీసీసీ సభ్యుడు మున్నూరు కిషన్ ధీమా వ్యక్తం చేశారు. రేగోడ్ పీఏసీఎస్ మాజీ చైర్మన్ రాధకిషన్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. అదే విధంగా టి.లింగంపల్లి బీఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి భస్వరాజ్, గజ్వాడ మాజీ ఎంపీటీసీ గీతా శ్రీనివాస్‌గౌడ్, ఎస్ఎమ్‌సీ చైర్మన్ నర్సింలు కాంగ్రెస్‌లో చేరారు. వీరికి మంత్రి దామోదర రాజనర్సింహ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు ఎస్.దిగంబర్‌రావు, జెడ్పీటీసీ, గ్రామ అధ్యక్షుడు శంకరప్ప, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాధకిషన్, టి.లింగంపల్లి ముదిరాజ్ నాయకుడు చంద్రయ్య తదితరులు ఉన్నారు.

ప్రగతి పత్రాల పంపిణీ


ప్రగతి పత్రాలతో విద్యార్థులు

కౌడిపల్లి(నర్సాపూర్): వార్షిక పరీక్షలు ముగియడంతో పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు తరగతుల వారీగా ప్రగతి పత్రాలు అందజేశారు. మంగళవారం లాస్ట్ వర్కింగ్ కావడంతో వివిధ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రగతి పత్రాలు అందించి రిజల్ట్ చెప్పారు. ఈనెల 24 నుంచి జూన్ 12 వరకు వేసవి సెలవులు కావడంతో విద్యార్థులు ఉత్సాహంగా ఇంటికి వెళ్లారు. కాగా సెలవుల్లో ఎండలో తిరగొద్దని సూచించారు.

సన్మానం

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని అజ్జమర్రి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కనకయ్య పదవీ విరమణ సందర్భంగా ఆయనను హెచ్ఎం నరేష్ సన్మానించారు. పాఠశాల ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

వెల్దుర్తి(తూప్రాన్): అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గౌరి డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ తులసీరాంకు వినతిపత్రం అందజేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.

వేగవంతం చేయాలి

ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు మండల వ్యవసాయాధికారి ఝాన్సి పేర్కొన్నారు. మండల కేంద్రం వెల్దుర్తిలో కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించి సిబ్బందికి పలు సలహాలు, సూచనలు అందజేశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సూచించారు. ఏఓ వెంట ఏఈఓ వందన ఉన్నారు.

కొనుగోలు కేంద్రం తనిఖీ

కౌడిపల్లి(నర్సాపూర్): గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఏఓ స్వప్న తెలిపారు. మంగళవారం మండల కేంద్రం కౌడిపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ధాన్యంలో తేమ శాతం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని చెప్పారు. వాతావరణంలో మార్పు, వర్షసూచన ఉన్నందున రైతులు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రాజశేఖర్‌గౌడ్, దివ్యశ్రీ, నిర్వాహకులు కృష్ణ, రైతులు పాల్గొన్నారు.


వెల్దుర్తిలో కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఏఓ

హామీలను విస్మరించిన ప్రభుత్వం

రేగోడ్(మెదక్): కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను విస్మరించిందని జహీరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ విమర్శించారు. మండల కేంద్రం రేగోడ్‌లో మంగళవారం రాత్రి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు జైపాల్‌రెడ్డి, నారాయణ, వీరారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రమేశ్, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు రవీందర్, ఎంపీటీసీ గొల్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అనిల్‌కుమార్

పదవుల కోసం పార్టీ మారి విమర్శలా ?

వెల్దుర్తి(తూప్రాన్): పదవుల కోసం పార్టీ మారి, బీఆర్ఎస్‌లో చేరిన ఎమ్మెల్యే సునీతారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం దారుణమని మండలాధ్యక్షుడు మహేశ్‌రెడ్డి, జిల్లా నాయకుడు నరేందర్‌రెడ్డి, మల్లేశం అన్నారు. మంగళవారం వెల్దుర్తిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. మెదక్ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలిపించడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ నెల 25న ఉదయం 10 గంటలకు మండల కేంద్రం వెల్దుర్తిలో ఎంపీ అభ్యర్థి రోడ్ షో ఉందని, దానిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోతిరెడ్డి, నర్సింహారెడ్డి, హన్మేష, సుధాకర్‌గౌడ్, వెంకటరెడ్డి, మల్లేశం చారి, రామకృష్ణారావు పాల్గొన్నారు.

అందరిలో ఆధ్యాత్మిక భావన పెరగాలి

- మాధవానంద సరస్వతి

మనోహరాబాద్(తూప్రాన్): అందరిలో ఆధ్యాత్మిక భావన పెరగాలని, ప్రతీ ఒక్కరు భక్తి భావంతో నడుచుకోవాలని మాధవానంద సరస్వతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సామూహిక సత్యనారాయణ వ్రతం, హనుమాన్ జన్మోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సనాతన ధర్మ పరిరక్షణ ధ్యేయంగా పని చేయాలని భక్తులకు సూచించారు. భక్తి భావం పెరిగినప్పుడే ప్రశాంతత జీవనం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో అర్చకుడు రాములు పంతులు, మాజీ సర్పంచ్ మహిపాల్‌రెడ్డి, ఎంపీటీసీ లత తదితరులున్నారు.


ప్రవచనం చెప్తున్న మాధవానంద సరస్వతి

ప్రజలకు సమస్యలు రాకుండా చూడాలి

నర్సాపూర్: మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు తాగు నీరు, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తన కార్యాలయ సిబ్బందికి సూచించారు. ఆయన మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని జగన్నాథరావు కాలనీలో పర్యటించారు. కాలనీవాసులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగు నీరు సమస్య రాకుండా చూడాలన్నారు.


కాలనీలో పర్యటిస్తూ కాలనీవాసులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

బీజేపీ ఇంటింటి ప్రచారం


శివ్వంపేట(నర్సాపూర్): బీజేపీలో చేరిన ఎరుకల సంఘం సభ్యులు

చేగుంట(తూప్రాన్): మండలంలోని చందాయిపేట గ్రామంలో బీజేపీ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ కన్వీనర్ ఎస్ఎన్ చారి మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కోకన్వీనర్ గోవింద్, మండలాధ్యక్షుడు భూపాల్, శోభన్, సంతోష్‌రెడ్డి, అంజనేయులు, జిల్లా నాయకురాలు జ్యోతి, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

నరేంద్రమోదీతోనే దేశాభివృద్ధి సాధ్యం

పెద్దశంకరంపేట(మెదక్): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ.పాటిల్ అన్నారు. పెద్దశంకరంపేటలోని పార్టీ కార్యాలయంలో మక్తలక్ష్మాపూర్, మల్కాపూర్, దానంపల్లి గ్రామాలకు చెందిన దాదాపు 100 మంది యువకులు ఎంపీ సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు విఠల్, శ్రావణ్, సూర్యప్రకాష్, అశోక్, సుభాష్, గంగారెడ్డి తదితరులున్నారు.

రఘునందన్‌రావును గెలిపించాలి

శివ్వంపేట(నర్సాపూర్): మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు మల్లేశ్‌గౌడ్, మండల ఇన్‌చార్జి రమణరావు అన్నారు. మండల పరిధిలోని దొంతి, గంగాయిపల్లి గ్రామాలకు చెందిన ఎరుకల సంఘం సభ్యులు బీజేపీలో చేరారు. ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు భిక్షపతి, బీజేపీ మండలాధ్యక్షుడు రవి, నాయకులు ఉన్నారు.

బగలాముఖీ ఆలయంలో పౌర్ణమి పూజలు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో కొలువైన బగలాముఖీ ఆలయంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు సంతోష్‌శర్మ ఆధ్వర్యంలో హరిద్వార్చన, హోమం నిర్వహించారు. హైకోర్టు న్యాయవాది శివకుమార్‌గౌడ్ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, నిర్వాహకులు సూర్యకుమార్‌గౌడ్, పోచగౌడ్, కొండల్, నాగరాజు, వెంకటేశ్, తదితరులు ఉన్నారు.


హోమం నిర్వహిస్తున్న పండితులు

ముగిసిన కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో కొలువైన పురాతన కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు కనుల పండువగా ముగిశాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరిరోజు మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, సాయంత్రం గరుడసేవ (రథోత్సవం) నిర్వహించారు. కార్యక్రమంలో వేద పండితుడు శాస్త్రుల వామన శర్మ, చందు పంతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


రథోత్సవంలో గ్రామస్తులు

ప్రశంస పత్రాల అందజేత


శివ్వంపేట(నర్సాపూర్): ప్రశంస పత్రాలతో విద్యార్థులు

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పెద్దగొట్టిముక్ల పాఠశాలలో చిత్రలేఖనంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అక్షర సేద్యం ఫౌండేషన్ ప్రశంస పత్రాలు అందజేశారు.

తూప్రాన్: మండలంలోని కిష్టాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం లక్ష్మణ్ విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల పరీక్ష ఫలితాలు, ప్రోగ్రెస్ కార్డులు, ఆయా తరగతుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

సంక్షిప్త వార్తలు

◆ క్రీడా సామగ్రి అందజేత

పెద్దశంకరంపేట(మెదక్): క్యాబ్ రూట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా సామగ్రిని హైవేస్ ప్రాజెక్ట్ హెడ్ మేఘన అందజేశారు. మంగళవారం పేటలోని ఆయా పాఠశాలలకు క్రీడా సామగ్రిని అందించారు. కార్యక్రమంలో మేనేజర్ ఖాజామొయినొద్దీన్, హెచ్ఎం వెంకటేశం, ప్రిన్సిపాల్ విఠల్ నాయక్ తదితరులున్నారు.

◆ మహ్మద్‌నగర్‌లో వైద్యశిబిరం

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్నలో పీహెచ్‌సీ సిబ్బంది వైద్యశిబిరం ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించారు. సూపర్‌వైజర్, ఏఎన్ఎంలు గ్రామంలో టీబీ కేసులు గుర్తించేందుకు ఏపీఎఫ్ (ఆక్టీవ్ కేస్ ఫైండింగ్) పరీక్షలు చేశారు. ఎంఎల్ హెచ్‌పీ శివకుమా ర్, సూపర్‌వైజర్లు రమేశ్, రాధకృష్ణ, ఏఎన్ఎం, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

◆ విద్యార్థులను ప్రోత్సహించాలి

శివ్వంపేట(నర్సాపూర్): విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని హెచ్ఎం బాలచంద్రం అన్నారు. మంగళవారం శివ్వంపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రోగ్రెస్ రిపోర్ట్స్ ఇచ్చారు.

◆ ప్రజలకు అందుబాటులో ఉంటా

కొల్చారం(నర్సాపూర్): ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో పెద్దమ్మతల్లి ఆలయ వార్షికోత్సవాల్లో నీలం మధు అమ్మవారిని దర్శించుకొన్నారు. కార్యక్రమం నర్సాపూర్ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర నాయకులు రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు గోవర్ధన్, నర్సింలు, వెంకట్‌గౌడ్, కృష్ణ పాల్గొన్నారు.

◆ బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

మనోహరాబాద్(తూప్రాన్): మెదక్ బీఆర్ఎస్ ఎంపీగా అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు సాధిస్తారని జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత అన్నారు. మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

పెద్దశంకరంపేట(మెదక్): జహీరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఎంపీపీ శ్రీనివాస్ ముసాపేట తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. సురేష్ షెట్కార్, నాయకులు వెంకట్‌రెడ్డి, మానిక్‌రెడ్డి తదితరులున్నారు.

◆ కారుగుర్తుకు ఓటు వేయండి

టేక్మాల్(మెదక్): కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ గెలిపించాలని మండలంలోని బొడ్మట్‌పల్లిలో ప్రచారం చేశారు. ఇందులో అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భక్తుల వీరప్ప, పార్టీ నాయకులు జైపాల్‌రెడ్డి, రవి, సలీమ్, సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.

◆ బీజేపీని ఓడించాలి

తూప్రాన్: కార్మిక వ్యతిరేక, మతోన్మాద బీజేపీని ఓడించాలని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి రాములు పిలుపునిచ్చారు. మంగళవానం పట్టణంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి అధ్యక్షతన పార్లమెంట్ ఎన్నికలు – కార్మిక వర్గ కర్తవ్యం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం, యాదగిరి, బాలేష్, ఇంద్రేష్, వినయకుమార్, నవీన్, శంకర్, వెంకటేష్, స్వామి, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

◆ కొండెంగను పట్టుకోవడానికి యత్నం

రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీ పరిధిలోని గుల్పర్తి గ్రామంలో కొండెంగను పట్టుకోవడానికి మంగళవారం అటవీశాఖ వారు విఫలయత్నం చేశారు. ఉదయం గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేసింది. దీనితో మున్సిపల్ కౌన్సిలర్ కవిత ఈవిషయమై మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లింది. చైర్మన్ ఈవిషయం అటవీ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, వారు గ్రామానికి వెళ్లి పరిశీలించారు. వారిని చూసి కొండెంగ పారిపోయిందని గ్రామస్తులు తెలిపారు.

◆ కాంగ్రెస్‌లో చేరికలు

నర్సాపూర్: మండలంలోని గూడెంగడ్డకు చెందిన పలువురు ఆయా పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరారని డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజిరెడ్డి చెప్పారు.

రోడ్‌షోను విజయవంతం చేయాలి

కౌడిపల్లి(నర్సాపూర్): మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు రోడ్‌షోను విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మంగళవారం కౌడిపల్లిలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కార్యకర్తలుఅధిక సంఖ్యలో రావాలన్నారు.